నవభూమి
జిల్లా అనుబంధం
17 డిసెంబర్,2024 మంగళవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in

## మానసిక వికాసానికి
# క్రీడలు తోడ్పడతాయి

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల - నవభూమి :** మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడల్లో పతకాలు సాధించిన బాపట్ల పట్టణంలోని లిటిల్ ఏంజెల్ హై స్కూల్ విద్యార్థులను సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అభినందించారు. 2024 నవంబర్ నెలలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీలలో బాపట్ల లిటిల్ ఏంజెల్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. అథ్లెటిక్స్ విభాగానికి చెందిన క్రీడాపోటీలు శ్రీకాకుళంలో, ఫెన్సింగ్ విభాగానికి చెందిన క్రీడాపోటీలు నంద్యాలలో నిర్వహించడం జరిగింది. శ్రీకాకుళంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో 10వ తరగతి విద్యార్థి వై.సతీష్ 3000 మీటర్ల విభాగంలో, 800 మీటర్ల విభాగంలో పోటీపడి పసిడి, రజత పతకాలు సాధించి జాతీయ స్థాయి క్రీడలకు అర్హత సాధించాడు. నంద్యాలలో జరిగిన ఫెన్సింగ్ పోటీలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు బి.ఆదిత్య సాయి, ఎస్.కిరణేశ్వర రెడ్డి లు రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీలలో బాపట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఏంజెల్ హై స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో కూడా పోటీ పడాలన్నారు. క్రీడలలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందుతుందని, సృజనాత్మకతతోపాటు ఐకమత్య భావన అలవారుతుందన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని అనేకమంది విద్యార్థులు క్రీడాపోటీలలో పాల్గొనాలని ఎస్పీ సూచించారు. రాబోయే రోజులలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పతకాల సాధించి తల్లిదండ్రులు, విద్య బుద్ధులు బోధించిన గురువులు గర్వపడే విధంగా సత్తాచాటాలని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్ధారించుకొని నిర్దిష్ట ప్రణాళికతో సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రమేష్ కుమారు, పిఇటి గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని వల్లకాడు చేయడమే జగన్ విజన్

- సర్వ నాశనానికి ఆయనే బ్రాండ్ అంబాసిడర్: టీడీపీ
- 'రాజధానిని స్మశానంగా మార్చారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలను వెళ్లగొట్టారు
- ఇసుక నుంచి మద్యం వరకూ దేనినీ వదిలిపెట్టకుండా
- జగన్ దోచుకొని రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేశారు:టీడీపీ

**అమరావతి-నవభూమి:** రాష్ట్రాన్ని వల్లకాడుగా చేయడం ఒక్కటే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తెలిసిన విజన్ అని తెలుగుదేశం పార్టీ ఎద్దేవా చేసింది. 'రాజధానిని స్మశానంగా మార్చారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలను వెళ్లగొట్టారు. ఇసుక నుంచి మద్యం వరకూ దేనినీ వదిలిపెట్టకుండా జగన్ దోచుకొని రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేశారు. పనులు లేక భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి వచ్చి, రాష్ట్రం వల్లకాడు మాదిరిగా మిగిలింది. సర్వ నాశనానికి బ్రాండ్ అంబాసిడర్గా ఉన్న జగన్ కూడా తమ పార్టీ వాళ్లతో... తన మీడియాతో విజన్ డాక్యుమెంట్ మీద విమర్శలు చేయించడం వింతల్లోకెల్లా వింత' అని విమర్శించింది. టీడీపీ అధికార ప్రతినిధి, రాష్ట్ర బయో డైవర్సిటీ సంస్థ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ సోమవారం తమ పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం విజన్ 2020 డాక్యుమెంట్ తయారు చేయించి విడుదల చేస్తే అప్పటి ప్రతిపక్షం నవ్వింది. కానీ, ఆ విజన్ వల్లే రాష్ట్రానికి ఐటీ కంపెనీలు తరలివచ్చి వాటిలో 34 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చాయి. సైబరాబాద్ పేరుతో ఒక కొత్త నగరం రూపుదిద్దుకొంది. హైదరాబాద్ నగరం నుంచి లభిస్తున్న ఆదాయం మొత్తం తెలంగాణ రాష్ట్రానికి ఆర్థికంగా వెన్నెముకగా మారింది. ఆ నాటి విజన్ డాక్యుమెంట్ వల్ల వచ్చిన ఫలితం అది. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను కూడా 1947నాటికి అభివృద్ధిలో అత్యుత్తమ స్థాయికి తీసుకువెళ్లడానికి మళ్లీ ఇప్పుడు విజన్ డాక్యుమెంట్‌ను టీడీపీ ప్రభుత్వం తయారు చేయించింది. అయిన కాడికి దోచుకొనే ఆర్థిక నేరగాళ్లకు విజన్ అంటే తెలియదు.

## కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి
# జన్మదిన వేడుకలు

- నేడు దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



**దెందులూరు డిసెంబర్16 నవభూమి** రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో పార్టీ బలపడడం ఖాయమని దెందులూరు నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జ్ కన్వీనర్ ఆలపాటి నరసింహామూర్తి అన్నారు. మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన సందర్భంగా దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం మండూరు గ్రామంలోని దెందులూరు నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ అలపాటి నరసింహ మూర్తి తెలిపారు.



ఈ సందర్భంగా వైఎస్ షర్మిల రెడ్డికి నరసింహామూర్తి పుట్టినరోజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## అథ్లెటిక్స్ పోటీల్లో ఛాంపియన్షిప్
# సాధించిన వ్యాయామ విద్యార్థులు



## పెద్ద తిరుపతి బయలుదేరి వెళ్లిన ఏలూరు జిల్లా నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సేవా సంఘం టీం



**దెందులూరు డిసెంబర్ 16 నవభూమి** ఏలూరు జిల్లా టిడిపి న్యాయి బ్రాహ్మణ సాధికారిక సంఘం నాయకుల బృందం పెద్ద తిరుపతి బయలుదేరి వెళ్లారు. నెల్లూరు జిల్లా లో గోగుల మోడీ వెంకయ్య స్వామి ఆశ్రమం సందర్శించారు. అక్కడ నెల్లూరు జిల్లా టిడిపి నాయి బ్రాహ్మణ సాధికారిక సంఘం అధ్యక్షులు ఈదర శ్రీనివాసులు దగ్గరుండి ఆశ్రమంలో బాబా గారిని దర్శనం చేపించడం జరిగింది. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని టిడిపి కూటమి ప్రభుత్వం మళ్లీ సారి కూడా టిడిపి కూటమే గెలవాలని వారు బాబాను మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ. టిడిపి నాయి బ్రాహ్మణ సాధికారిక సంఘం సభ్యులు ఉన్నారు

## ఏలూరు ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్‌ని కలిసిన తాసిల్దార్ సుమతి



**దెందులూరు డిసెంబర్ 16 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని దెందులూరు తాసిల్దార్గా పనిచేస్తున్న బత్తుల సుమతి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి. నాదెండ్ల మనోహర్ ను ఏలూరులో దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి మర్యాదపూర్వకంగా కలిసిన బొకేను అందజేశారు

## 18న సెమీ క్రిస్మస్ వేడుకలు

**దెందులూరు .డిసెంబర్ 16 నవభూమి** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి దేవుని యదు భయభక్తులు కలిగి ఏసుక్రీస్తుకి ఇష్టమైన విధంగా జీవనో సాగించాలని అడుగులు గూడెం టూ లైట్ చర్చ్ పాస్టర్ ఎం ప్రసాదు అన్నారు. అలుగులగూడెం గ్రామంలో ది ట్రూలైట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు 18వ తేదీన అంగరంగ వైభవంగా జరుగుతాయని పాస్టర్ ఎం ప్రసాద్ తెలిపారు.ముఖ్య అతిథిగా హైదరాబాద్ దైవ జనులు పల్లి విశాల్ ఒబద్య విచ్చేస్తారన్నారని .



## అథ్లెటిక్స్ పోటీల్లో ఛాంపియన్షిప్ సాధించిన గోపన్నపాలెం

# వ్యాయామ విద్యార్థులు

- ఆల్ ఇండియా పరుగు పందాలుకు ఎంపికైన గోపన్నపాలెం వ్యాయామ కళాశాల విద్యార్థులు
- మెడల్స్ పంటపండించిన వ్యాయామ క్రీడాకారులు









**దెందులూరు డిసెంబర్ 16 నవభూమి** క్రీడా పోటీల్లో క్రమశిక్షణ పట్టుదల సాధించాలని తపనతో మెడల్స్ పంట పండిస్తున్న దెందులూరు మండలం గోపన్న పాలెం లోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాల క్రీడాకారులు తమ ప్రతిభను చూపిస్తూ పలు క్రీడల్లో మెడల్స్ సాధించి ఆల్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. రాజమండ్రిలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శని ఆదివారాలు జరిగిన అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో అథ్లెటిక్స్ పరుగు పందెం పోటీల్లో శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి అథ్లెటిక్స్ పరుగుపందెంలో బాలికల ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించడం ఎంతో గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతానియల్ అన్నారు. గెలుపొందిన విద్యార్థులు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్లో జరగనున్న ఆల్ ఇండియా అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ తెలిపారు.ఈ సందర్భంగా పరుగుపందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి బాలికల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ సాధించిన క్రీడాకారులను ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ అభినందించారు ఆల్ ఇండియా పరుగు పందెం పోటీలకు ముగ్గురు ఎంపిక గోపన్న పాలెం లోని శ్రీ శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో బీపీఈడీ రెండవ సంవత్సరం చదువుతున్న ఆచంట మండలం పెనుమంచిలి గ్రామానికి చెందిన వి జయశ్రీ యూనివర్సిటీలో బాలికల 100 మీటర్ల పరుగుపందంలో అత్యంత ప్రతిభ కనబడటంతో పాటు యూనివర్సిటీ స్థాయిలో గతంలో ఉన్న 13 సెకన్లలో 100 మీటర్లు అధిగమించిన రికార్డును చెరిపివేశారు. ఈ పోటీల్లో పాల్గొని కేవలం 100 మీటర్ల పరుగు పందెంలో 12 సెకన్ల 12 సమయానికి కొత్త రికార్డును జయశ్రీ సృష్టించింది. గోపన్నపాలెం లోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో బిపిడి మొదటి సంవత్సర చదువుతున్న అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం కొత్త బేసిరెడ్డి గ్రామానికి చెందిన ఏ. సత్య దుర్గాభవాని 200 మీటర్ల పరుగు పందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి. ఆల్ ఇండియా పరుగు పందాలకు ఎంపికైంది .అలాగే తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు మండలం గెద్దాడ గ్రామానికి చెందిన గోపన్న పాలెం లోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో డిపిడి రెండవ సంవత్సర చదువుతున్న జి పావని సాయి మహా 21 కిలోమీటర్ల పరుగుపందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి రికార్డు సృష్టించింది. (ఆఫ్ మెదరన్ ) సాధించి ఆల్ ఇండియా స్థాయిలో మంచి పేరు సంపాదించింది. ఈ సందర్భంగా అత్యంత పరుగు బంధంలో ప్రతిభ కనబరిచినందుకు వీరు ఈ నెల ఆఖరులో ఒరిస్సాలోని భువనేశ్వర్లో జరగనున్న ఆల్ ఇండియా అథ్లెటిక్స్ పోటీలకు రాజమండ్రి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరఫున పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నతనియల్ తెలిపారు. ఈ సందర్భంగా దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. గ్రామ టిడిపి అధ్యక్షులు చింతా సుబ్బారావు. టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ. సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము. తెలుగు యువత నాయకులు బొర్ర చందు. టిడిపి నేత ఏనుగు కేబుల్ శీను. బజారు గణేషు. జనసేన నేత మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు తో పాటు పలువురు క్రీడాకారులను (విద్యార్థులను)



## కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేసిన టిడిపి కూటమి ప్రభుత్వం



**దెందులూరు డిసెంబర్14 నవభూమి** దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీలో మసీదుపాడు గ్రామ శివారు నుండి వైయస్సార్ కాలనీ వరకు కొత్త కేబుల్ వేసి వీధిలైట్లు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చింత సుబ్బారావు యూనిట్ ఇన్చార్జ్ మారగాని సత్యనారాయణ చమ్మళ్లమూడి, రాము దొండ శ్రీను ,రవి , ఆళ్ల బాలాజీ . పలగాని మంగా రావు. టిడిపి నేత ఏనుగు కేబుల్ శీను. తెలుగు యువత నేత బొర్రా చందు. మాజీ ఎంపీటీసీ కొలంటి లక్ష్మీ భవానీ ప్రసాద్. తదితర కూటమి నాయకులు కలిసి వీధిలైట్లు స్విచ్ ఆన్ చేయడం జరిగింది.... మిల్లు బాబు యువసేన సభ్యులు ఉన్నారు

## దెందులూరు బిఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో విజయ్ దివాస్

**దెందులూరు. డిసెంబర్ 16 నవభూమి** దెందులూరు లోని బిఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజీలో విజయ దివాస్ కార్యక్రమాన్ని కళాశాల కరెస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి లిఅధ్యాపకురాలు లావణ్యలి విజయ దివాస్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ దినోత్సవాన్ని జరుపుకొనుటకు గల కారణం మన దేశం చేసిన యుద్ధాల్లో లిఇండో-పాక్‌లి యుద్ధానికి అనగా 1971 వ సంవత్సరం జరిగిన యుద్ధానికి ప్రాధాన్యం ఉంది. దీని ద్వారా ఇండియన్ ఆర్మీ వైమానిక దళం ,నావికాదళం, సాయుధదలాల లిసత్తా ప్రపంచానికి తెలిసిందిలి. ఈ పోరాటం డిసెంబర్ 3 నుండి 16 వరకు అనగా 13 రోజులపాటు జరిగింది. ఈ పోరాటంలో భారత్ ఘనవిజయం సాధించింది. లిబంగ్లాదేశ్ ప్రత్యేక దేశంగాలి ఏర్పాటు జరిగింది. అప్పటినుండి యుద్ధంలో సాధించిన విజయానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు .ఈ యుద్ధంలో 3,900 మంది భారత సైనికులు అమరులయ్యారు .10,000 మంది పైగా గాయపడ్డారు. ఈ లివిజయ్ దివాస్‌లి ద్వారా భారత సైనిక సమన్వయం చతురత కనబడుతుంది అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





### ప్రభుత్వ పాఠశాలలో కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ ఆయా

## వర్కర్లకు జీతాలు చెల్లించాలి:సిపిఎం

**మాడుగుల డిసెంబర్ 16 నవభూమి** మండలంలో మాడుగుల ప్రభుత్వ పాఠశాలలో కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ ఆయా వర్కర్లకు ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని గాంధీ పార్క్ నుండి ఎంఈఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎంఈఓ ఎం. పాండు రంగారావు కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఇరట నరసింహమూర్తి , కె.భవాని శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ రవి మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్నటువంటి పేద వర్గాల వారు ప్రభుత్వ పాఠశాల కళాశాలలో అనేక దశబ్దాలు గా శానిటేషన్ కార్మికులుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. వీరికి దాదాపుగా 5 నెలల నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి.సెప్టెంబర్ 2 వ తేదీన ప్రభుత్వం జీవో నెంబర్ 413 విడుదల చేసింది ఈ జీవో ప్రకారం పాఠశాల విద్యా బడ్జెట్ అంచనాలు 2024 - 2025 ఆయాలు మరియు నైట్ వాచ్మెన్ వేతనాల కోసం 6.438.40 లక్షలు మరియు టాయిలెట్ల క్లీనింగ్ కోసం 2352. 03 లక్షల రూపాయలు రిలీజ్ చేసినట్లు జీవో ఇచ్చి 2 నెలలకు సగం వేతనాలు 3000 రూపాయలు ఒక్క నెల పూర్తి వేతనం 6000 రూపాయలు చెల్లించారు.ఇంకా జూలై ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ నవంబర్ 5 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలల కళాశాలల శానిటేషన్ ఆయా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది.మూడు వందల మంది విద్యార్థులకు ఒక ఆయా ను నియమించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని పున పరిశీలించాలని కోరుతున్నాము.300 మంది విద్యార్థులకు ఒక ఆయా ఉండటం వలన ఆయాల పైన విపరీతమైన పని భారం పెరిగింది.50 మంది విద్యార్థులకు ఒక ఆయా ను నియమించాలని కోరుతున్నాం. శానిటేషన్ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పాఠశాలలను కళాశాలలను పరిశుభ్రంగా ఉంచే శానిటేషన్ ఆయా వర్కర్లు అతి తక్కువ 6000 వేతనంతో పనిచేస్తున్నారు. చాలీచాలని వేతనాలతో నెలల తరబడి జీతాలు పెండింగ్ లో ఉండటం వలన కుటుంబాలను పోషించలేక చాలా అవస్థలు పడుతున్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వేతనాలు పెంచాలని ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని శానిటేషన్ పరికరాలు బ్లౌజులు మాస్కులు శానిటేషన్ చీపుర్లు పినాయిల్ మొదలైనవి






ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఇ.ఎస్.ఐ. సౌకర్యం కల్పించాలని సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని రాజకీయ కక్ష సాధింపులతో వర్కర్ల తొలగింపులు ఆపాలని పని ఒత్తిడి తగ్గించాలని స్థానికంగా ఉన్న ఇతర సమస్య లను పరిష్కరించాలని ప్రభుత్వ పాఠశాల కళాశాలల సానిటేషన్ ఆయా కార్మికుల యూనియన్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సెక్రెటరీ మహాలక్ష్మి. జోగల సంతోషి కొండమ్మ పాల్గొన్నారు.

### అంబరాన్ని తాకిన జర్నలిస్టుల

## ఐక్య సెమీక్రిస్మస్ సంబరం

- క్రిస్మస్ అనంతరం జర్నలిస్టులు కలిసి చేసిన ఆత్మీయ విందు
- జర్నలిస్టులు అందరూ ఐక్యంగా కలిసి కట్ చేసిన క్రిస్మస్ కేక్
- ఫాదర్ ఇంజమాల మైఖేల్ సత్కరించిన జర్నలిస్టులు
- పలువురు జర్నలిస్టులకు దుశ్శాలువతో సత్కారం

**దెందులూరు డిసెంబర్ 16 నవభూమి** ఏలూరులోని స్థానిక లేడీస్ క్లబ్ ఆవరణంలో ఏలూరు జర్నలిస్టులు ఆధ్వర్యంలో సభాధ్యక్షులు మత్తే బాబి అధ్యక్షతన నిర్వహించిన జర్నలిస్టుల ఐక్య సెమీక్రిస్మస్ వేడుకలు అంబరాన్ని తాకాయి, ముందుగా ప్రముఖ క్రైస్తవ గాయకులు జంగం సురేష్ స్టీఫెన్ క్రిస్మస్ గేయాలు ఆలపించారు,ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా రెవరెండ్ ఫాదర్





ఇంజమాల మైఖేల్ పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు, అనంతరం సీనియర్ జర్నలిస్ట్ రాజు మాట్లాడుతూ,పాస్టర్ గేరా అబ్రహ్మం,కైలే జోసెఫ్ క్రిస్మస్ శుభాలు తెలిపారు,అనంతరం ఈ వేడుకలో కొవ్వలి, పోతునూరు,నవాబుపేటకు, చెందిన పలువురు చిన్నారులు క్రిస్మస్ గీతాలు నృత్యాలు చేసి అలరించారు,అనంతరం సీనియర్ జర్నలిస్టులుకు చిరు సత్కారం చేశారు ఈ సెమీక్రిస్మస్ కు పూనుకున్న ఆర్గనైజర్ గుంపుల విక్టర్ బాబు ను పలువురు అభినందించారు,ఈ కార్యక్రమంలో ఏలూరు దెందులూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, శాటిలైట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, జర్నలిస్టులు కులమతాలకు యూనియన్లకు అతీతంగా పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పిల్లి మెల్టన్ తో పాటు పలువురు జర్నలిస్టులో పాల్గొన్నారు

# సమాచార హక్కు కార్యకర్తల సంఘం క్యాలెండర్‌ల ఆవిష్కరణ

### కమిటీ సభ్యులు వడ్డే విశ్వనాథ్ రాజ్ ,వెంకటగిరి

**హొళగుంద. డిసెంబర్ 16 (నవభూమి)** సమాచార హక్కు చట్టం క్యాలెండర్ ను సమాచార హక్కు కార్యకర్తల సంఘం ఆధ్వర్యంలో నేడు ఆవిష్కరించారు. హొళగుంద మండలంలోని పోలీస్ స్టేషన్, తహశీల్దార్, ఎంపీడీఓ, కార్యాలయాల్లో ఈ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వడ్డే విశ్వనాథ్ రాజ్ , వెంకట గిరి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడిపై ఉందన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే పనితీరు, కార్యక్రమాలను తెలుసుకోవచ్చు అన్నారు. వ్యక్తిగత సమాచారం మినహా, ప్రభుత్వ అధికారుల పనితీరును ప్రశ్నించే హక్కు కేవలం సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రతి భారతీయ పౌరుడికి ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం క్యాలెండర్ ను అన్ని రూపాలుగా ప్రజలకు అవగాహన కలిగించే సమాచార హక్కు చట్టం సభ్యులను ఆయా శాఖల అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాల నరసింహులు, తాసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో విజయాలలిత, పాత్రికేయులు నాగప్ప,రవికుమార్, మహబూబ్ బాషా, మహేష్ గౌడ్ ,ముద్దుసార్,నాగరాజు, పెద్దహ్యాట మల్లయ్య, మల్లి , వేణు, కృష్ణ, గాది, పంపా, తదితరులు పాల్గొన్నారు.









## శింగనమల ఎమ్మెల్యే

# బండారు శ్రావణి శ్రీ సక్సెస్

- ఆరు మండలాల్లో సాగునీటి ఎన్నికల్లో ఏకగ్రీవంగా విజయం
- నాయకులను, కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చిన ఎమ్మెల్యే
- సాగునీటి సంఘాల రైతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే







**అనంతపురం డిసెంబర్ 26 నవభూమి** మహిళ అనుకుంటే ఏదైనా సాధించగలరు. ప్రస్తుతం పురుషులకంటే మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు. రాజకీయాల్లో ఉన్నత ఉద్యోగాల్లో చదువుల్లో, ఆకాశానికి ఎగిరే విమానాల్లో పైలట్లుగా ఉంటూ పురుషుడికి సమానంగా పనిచేస్తున్నారు. స్త్రీ లేనిదే జననం లేదు, స్త్రీలేకపోతే గమనం లేదు, శ్రీ లేకపోతే సృష్టి లేదు, దేవుడైన చివరకు తల్లి కడుపున పుట్టాల్సిందే, అలాంటి పాత్ర ఒక్క స్త్రీకి మాత్రమే దక్కుతుంది. కుటుంబాన్ని నడిపించాలన్న, కుటుంబాన్ని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలన్నా ఒక్క మహిళ చేతిలోనే ఉంటుంది. అది స్త్రీకున్న గొప్పతనం. ఆ మాటలను నిజంగా రుజువు చేస్తోంది శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. అతి చిన్న వయసులోనే రాజకీయాలకు అరంగేట్రం చేసి ఎమ్మెల్యే అయినా ఘనత బండారు శ్రావణి శ్రీ కె దక్కుతుందని చెప్పవచ్చు. 2019లో యువ మహిళగా రాజకీయాల్లోకి వచ్చిన బండారు శ్రావణి శ్రీ తొలుత ఓటమి చెందిన ఎక్కడ వెనుతిరుక్కుండా అకుంఠిత దీక్షతో 2024 పోటీ చేసి అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. శింగనమల నియోజకవర్గ అంటే రాష్ట్రంలోనే కాదు, దేశంలోనూ ఆదర్శ నియోజకవర్గంగా గుర్తింపు పొందింది. విప్లవాలకు మారుపేరుగా గెలిచింది. శింగనమల నియోజకవర్గం నుంచి ఎంతోమంది నేతలు రాష్ట్రస్థాయికే కాదు, దేశస్థాయికి ఎదిగారు. అంత పేరు ఉన్న, నియోజక వర్గం శింగనమల. అలాంటి నియోజకవర్గంలో యువ మహిళ బండారు శ్రావణి రాజకీయాల్లోకి వచ్చి అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు. సింగనమల నియోజకవర్గంలో బండారు శ్రావణి శ్రీ 8 వేల పైచిలుకు ఓట్లతో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అప్పటినుంచి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆరు మండలాల్లో పర్యటించి నాయకులను, కార్యకర్తలను ఒక తాటిపైకి తీసుకువచ్చి ఆరు మండలాల్లో ఏకగ్రీవంగా సాగునీటి సంఘాల అధ్యక్షులను, ఉపాధ్యక్షులను గెలిపించడంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రముఖ పాత్ర పోషించిందని చెప్పవచ్చు. శింగనమల నియోజకవర్గంలోని ప్రతి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు. తాత నారాయణస్వామి, తండ్రి బండారు రవికుమార్, తల్లి బండారు లీలావతి ఆశయ సాధన కోసం యువ మహిళ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముందుకు వెళ్తోందని పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

## ఇల్లు కోల్పోయిన నిరుపేదలకు

# నష్టపరిహారం అందించాలి

- ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జియా ఉల్ హక్

**నెల్లూరు,డిసెంబర్ 16,(నవభూమి)::** పెన్నా నది మీద నూతన బ్రిడ్జి నిర్మాణం వలన నిరుపేదల నివసించే అనేక కుటుంబాలు ఇళ్లు కోల్పోయారని.. ఇల్లులు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కు జియా ఉల్ హక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ రోజు నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ ఓ.ఆనంద్ గారికి ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పెన్నా నదీ మీద నిర్మాణం చేస్తున్న నూతన బ్రిడ్జి వలన గృహాలు కోల్పోయిన వారికి జాతీయ రహదారి నుండి నష్ట పరిహారం అందినది అయితే కొందరికి నష్ట పరిహారం నామ మాత్రపు అందినందు వలన వారు అన్యాయం ఐపోయారు. వారి కోసం కలెక్టర్ గారితో వివరించగా కలెక్టర్ గారు వారికి ఆర్బిట్రేషన్ ద్వారా సహాయం చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్ అజీజ్,వెల్ఫేర్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలానీ, షేక్ గఫూర్,షేక్ షఫీ ఉల్లా, షేక్ అబ్దుల్లా షేక్ జిలానీ బాషా, షేక్ అబ్దుర్ రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.



## 28న ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్





**దెందులూరు డిసెంబర్ 16 నవభూమి** దెందులూరు మండలంలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మెటీరియల్ కంపౌండ్ ఎనిమిది కోట్లు కూలి కల్పించిన నగదు 22 కోట్లు మొత్తం 30 కోట్ల గాను ఈనెల 28వ తేదీన దెందులూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుందని సామాజిక తనిఖీ ఎస్ఆర్పి సూర్య మరియు వారి సిబ్బంది తెలిపారు. సోమవారం దెందులూరు ఉపాధి కార్యాలయంలో ఎంపీడీవో శ్రీదేవి. ఉపాధి హామీ పథకం ఏపీవో దశరథ రామ్ జి ఆధ్వర్యంలో దెందులూరు మండలం 17 సామాజిక తనిఖీ.కోఆర్డినేషన్ మీటింగ్ జరిగింది. ఎస్ ఆర్ పి సూర్య మరియు వారి సిబ్బంది, ఏపీవో రాంజీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ టీం బుధవారం నుండి 27వ తేదీ వరకు జాతీయ ఉపాధి పథకం పనులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి 28వ తేదీన మండలస్థాయి పబ్లిక్ ఫోరం సమావేశంలో సామాజిక తనిఖీ సదస్సు నిర్వహించడం జరుగుతుందని సోషల్

### ధర్మవరంలో మహిళా ఇండస్ట్రియల్ పార్క్ స్టిచ్చింగ్ యూనిట్

# పరిశ్రమ ఏర్పాటు చేయండి

- ఆర్థికంగా చితికిపోయిన చేనేత మహిళలకు ఉపాధి కల్పించండి
- పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన మంత్రి.. అన్ని అంశాలు పరిశీలిస్తామని హామీ





**అనంతపురం డిసెంబర్ 16 నవభూమి** ధర్మవరంలో మహిళా ఇండస్ట్రియల్ పార్క్ మరియు స్టిచ్చింగ్ యూనిట్ పరిశ్రమ ఏర్పాటు చేసి.. ఆర్థికంగా చితికిపోయిన చేనేత కుటుంబాల మహిళలకు ఉపాధి కల్పించాలని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కి, బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ తో కలసి విజ్ఞప్తి చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా పెనుకొండకు వచ్చిన మంత్రి శ్రీనివాస్ ను పరిటాల శ్రీరామ్ కలిసి ధర్మవరం ప్రాంతంలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ధర్మవరం చేనేత రంగం గత కొన్ని సంవత్సరాలుగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. ముడిసరుకు ధరలు పెరిగి.. గిట్టుబాటు ధరలు తగ్గిపోయి చేనేత రంగం కుదేలైందన్నారు. ఒక్క ధర్మవరం పట్టణంలోనే 50వేల కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయన్నారు. చేనేత వృత్తిలో కీలకంగా ఉన్న మహిళలకు ప్రస్తుతం ఉపాధి లేకుండాపోయిందన్నారు. వారు ఆర్థిక సాయం అడగకుండా తమకు ఉపాధి చూపించాలని కోరుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 20వేల మందికి పైగా మహిళలకు ఉపాధి కల్పించాలన్నారు. అందుకే వీరందరికీ ఉపయోగపడేలా మహిళా ఇండస్ట్రియల్ పార్క్ మరియు స్టిచ్చింగ్ యూనిట్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని అంశాలు విన్న తర్వాత కచ్చితంగా ఈ ప్రాంత మహిళలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. చేనేతలను కూడా ఆదుకునే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని కొండపల్లి శ్రీనివాస్ పరిటాల శ్రీరామ్ తో అన్నారు....

# ఘనంగా జిల్లా కలెక్టర్ పుట్టినరోజు వేడుకలు

- రెవెన్యూ భవనంలో కేక్‌ను కట్ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం,డిసెంబర్ 16 నవభూమి** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ. మాలోల, జిల్లా అధికారులందరూ కలసి ఘనంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా అధికారులు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తో కేక్ ను కట్ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి జాయింట్ కలెక్టర్ కేక్ ను తినిపించారు. జిల్లా అధికారులు సంఘం తరఫున డిఆర్ఓ మాలోల, డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, జిల్లా అధికారులు తరఫున జాయింట్ కలెక్టర్ శాలువా కప్పి మొక్కను జిల్లా కలెక్టర్ కు అందించారు. అనంతపురం జిల్లాను అన్ని రంగాలలో అగ్రస్థానం నిలిపేందుకు కృషి చేశారని, ఇటీవల జిల్లా కలెక్టర్ కి రెండవ కుమారుడు జన్మించాడని, ఈరోజు జన్మదినం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నేను జన్మదినోత్సవ వేడుకలు ఎప్పుడు జరుపుకొననని , కానీ మీ అందరి ఆధ్వర్యంలో ఇలా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. జిల్లా అభివృద్ధికి, సంక్షేమానికి అధికారులంతా కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అధికారులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని, స్వర్ణాంధ్ర విజన్ 2047 అమలుకు, పేదరిక నిర్మూలనకు, ప్రభుత్వ పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి అందేలా చూడాలని, అనంతపురం జిల్లా ఎప్పుడు అగ్రస్థానంలో నిలవాలనేది నా ఆకాంక్ష అని, అధికారులందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని బర్తడే సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పీడీ వనజా అక్కమ్మ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి సుభాషిని, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలిం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిసిఓ అరుణకుమారి, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా రథోత్సవ ఆహ్వానం



**ఎమ్మిగనూరు,ఆగస్టు 16 (నవభూమి):** ఆర్షీయ కాలము నుండి పుష్య మాసము నందు ఎమ్మిగనూరు లో శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా రథోత్సవం 2025 జనవరి 15వ తారీఖున జరుగు ఆహ్వాన పత్రికలను వంశపరంపర్య ధర్మకర్త మాచాని నాగరాజు, నీల మురళీధర్,కామర్త రాజశేఖర్ కు అందించారు. వంశపారంపర్య ధర్మకర్త మాచానినాగరాజు నీల మురళీధర్ ఆనవాయితీ ప్రకారం స్వామివారి కల్యాణ శుభలేఖను దేవస్థానము నందు స్వామివారికి సమర్పంచి పూజల అనంతరం మొదటి ప్రథమ శుభలేఖను కామర్తి చల్లానా చిన్న విరుపాక్షప్ప పెద్ద కుమారుడైన రాజశేఖర్ కు ఇవ్వడం జరిగినది ఇందులో పాల్గొన్నవారు వంశస్తులైన మాచాని శివశంకర్, శ్రీకాంత్, హనుమేష్, హరిశేఖర్,శివకేశవ,చంద్రశేఖర్ ,మరియు కుల బాంధవులైన మాచర్ల తిమ్మప్ప,గడిగే మోహన్,సరళ సురేష్,గడిగే మోహన్,ఉపేంద్ర, మోని మునిరెడ్డి,కామర్తి గోవిందప్ప,ఎం .లక్ష్మన్న ,సత్య,లోకప్ప,బండా శ్రీనివాసులు,నాగిరెడ్డి,మరియు సల్వాజి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం...ఐదుగురికి గాయాలు

### ఆటోను ఢీ కొట్టిన ఇసుక ట్రాక్టర్



**ఎమ్మిగనూరు ,ఆగస్టు 16 (నవభూమి):** నందవరం-నాగలదిన్నె ప్రధాన రహదారిపై కనకవీడు గ్రామం అడ్డరోడ్డు వద్ద సోమవారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఐదుగురు యువకులకు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఉదయాన్నే ఐదు గంటలకు బతుకు తెరువు కోసం ఉదయం కూలి పనికి నందవరం గ్రామం నుండి నాగలదిన్నెకు వెళ్లే మార్గంలో ఉన్న పొలానికి ఆటోలో స్థానిక ఎస్సీ కాలనీవాసులు బయలుదేరారు.ఆ ప్రయాణం కూలీలకు విషాదంగా



మారింది.ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంతో వచ్చి ఆటోను ఢీ కొట్టినట్టు కూలీలు తెలిపారు.ఆటోను ఢీ కొట్టిన ట్రాక్టర్ డ్రైవర్ ప్రమాదానికి గురై అక్కడ చిందర వందరగా పడి ఉన్న కూలీలను సైతం లెక్కచేయకుండా,ఇసుక ట్రాక్టర్ ను అక్కడే వదిలి పరారైనట్టు వారు చెప్పారు.విషయాన్ని తెలుసుకున్న గ్రామ ప్రజలు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో సధేష్ (22) అనే వ్యక్తికి ఒక చేయి పూర్తిగా తెగిపోవడం జరిగింది.మెరుగైన చికిత్స కోసం అంబులెన్సు ద్వారా కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది.ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తీసుకువెళ్లాలని డాక్టర్లు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.యస్ రాజు(27)దినకర్ (20)ఏసన్న(50)బి.రాజేష్ (30) వ్యక్తులకు తీవ్ర గాయాలు అయినాయి.నలుగురి వ్యక్తులను మెరుగైన చికిత్స కొరకు ఆటోలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### ప్రజల సమస్యల

# పరిష్కారం కోసమే ప్రజా వేదిక

- ఆమడగూరు మండలంలో 1100 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నా
- పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా
- పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం డిసెంబర్ 16 నవభూమి** ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక సమావేశాన్ని నిర్వహించినట్లు పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆమడ గూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమడగూరు మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే,మాజీ మంత్రి కి స్థానిక ప్రజలు పూల మాల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా సామర్థ్యం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ఆంధ్రప్రదేశ్ కు లభించడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి వైపు వెళ్లేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని గుర్తు చేశారు. గ్రామాల్లో కనీసం తట్టెడు మట్టి కూడా వెయలేకపోయారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే పుట్టపర్తి నియోజకవర్గంలోని ఒక్కొక్క మండలానికి 3 కోట్ల చొప్పున మొత్తం 20 కోట్లు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు.ఆమడగూరు మండలంలో గతంలో సైన్స్ సిటీ పేరుతో అప్పటి ప్రభుత్వం సేకరించిన 1100 ఎకరాలలో ఈ ప్రాంత వాసులకు ఈ ప్రభుత్వంలో ఉపాధి కల్పించేలా పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అందుకు ఎమ్మెల్యే గా కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పల్లె కుటుంబాన్ని 30 ఏళ్లుగా ఆదరించి గెలిపించినందుకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ 12500 కోట్లు ,పోలవరం నిర్మాణానికి రూ.15000 కోట్లు సిఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతో కేంద్రం నుంచి తీసుకొచ్చారని కొనియాడారు. వైసిపి ప్రభుత్వ హయంలో కేంద్రం నుంచి వచ్చిన ప్రజా అభివృద్ధి నిధులను పక్క దారి పట్టించారని మండిపడ్డారు. బిజెపి, జనసేన సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో 2లక్షల 94 వేల కోట్లు బడ్జెట్ ను కేటాయించి ఇందులో 43000 కోట్లువ్యవసాయానికి ,ఇరిగేషన్ కు రూ.16706,విద్యకు రూ.29,808 కోట్లు ఉన్నత విద్యకు సుమారు రూ2316 కోట్లు ,బీసీ సంక్షేమం కోసం రూ39,700 కోట్లు, ఎస్సీ,ఎస్టీ అభివృద్ధికి మునుపెన్నడూ లేనివిధంగా రెట్టింపు బడ్జెట్ ను కేటాయించారని ముఖ్యమంత్రి చంద్రబాబు కు అభివృద్ధిపై ఉన్న చిత్త శుద్ధి అని కొనియాడారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు అంతకుముందు మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు ఆడపిల్లలకు ఆస్తి హక్కు వంటి వాటి సంస్కరణలు తీసుకొచ్చిన చరిత్ర అన్న నందమూరి తారకరామారావుకు దక్కుతుందన్నారు. ఈరోజు మహిళలు రాజకీయాల్లో రాణిస్తున్నారంటే ఎన్టీఆర్ కారణమన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో 3000 రూపాయలు ఉన్న పెన్షన్ను వెయ్యి పెంచి 4 వేలు ప్రతి ఇంటి వద్దకు సాయంత్రం లోపు అందజేస్తోందనీ తెలిపారు. మంచి చేసే ప్రభుత్వాన్ని సమర్థవంతుడైన ముఖ్యమంత్రి చంద్రబాబును ఆదరించాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 195 చెరువులు నింపడమే ఎమ్మెల్యే ఆశయమని మాజీ మంత్రి తెలిపారు అతి త్వరలో నూతన రేషన్ కార్డులు పెన్షన్లు కొత్త ఇండ్లు ఇండ్ల పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్డీవో శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తగాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు ఈ ఆస్తి వల్ల మానవ సంబంధాలు పూర్తిగా తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు చాలా కుటుంబాల్లో ప్రేమ ఆప్యాయత అభిమానాలు లోపించాయని గుర్తు చేశారు చివరకు మనిషి మనుగడకే ప్రమాదకరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి వ్యక్తి ఉండడం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి తోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు ఈరోజు హైదరాబాద్ ఐటిలో ఆదర్శంగా నిలిచిందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ కారణమన్నారు అదే దిశగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధిలో ముందు ఉంచుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ప్రజల నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితోపాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆర్డిఓ వెంకట సన్యాసి శర్మ తహసీల్దార్ రామ్నాథ్ రెడ్డి అర్జీలు స్వీకరించారు. కొన్ని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు మండల కూటమి పార్టీ నాయకులు టిడిపి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి ,మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి తెలుగు మహిళా అధ్యక్షురాలు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా వృద్ధులకు బియ్యం , ఐరన్ మంచాలు అందజేత...అమడుగురు సమీపంలోని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఆయుర్వేదిక్ డాక్టర్ సిరి ఆధ్వర్యంలో అందించిన 7 ఇనుప మంచాలతోపాటు టిడిపి నాయకుడు రామచంద్రారెడ్డి అందించిన బియ్యం ప్యాకెట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా వృద్ధులకు పంపిణీ చేశారు దీంతోపాటు అక్కడున్న వృద్ధులకు బ్రెడ్లు నిత్యవసర సరుకులు వృద్ధాశ్రమానికి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సై వెంకట్ నారాయణ ,మండల టీడీపీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, ఓడి చెరువు మండల టిడిపి కన్వీనర్ జయచంద్ర ,పుట్టపర్తి నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షుడు నిజాం వలి ,పండ్లు బ్రేడ్లు దాత్ చంద్ర , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వలిపి సోమశేఖర్ ,వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ్ జ్యోతి ,అమడగూరు మండల టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## పూర్తయిన కాలువ మరమ్మతుల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**అనంతపురం డిసెంబర్ 16 నవభూమి** శింగనమల నియోజకవర్గం: పుట్లూరుమండలం,చింతకుంట గ్రామ సమీపంలో 14.7 %ఖవీ% వద్ద అనుకున్న సమయానికి పూర్తయిన హెచ్.ఎల్.సి. కాలువ మరమ్మతు పనులను అధికారులు, స్థానిక రైతులతో కలసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు.అనంతరం యస్. కొండాపురం వద్దనున్న కాలువ గేటు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు.ఈ గేటు ద్వారా ఎంత మోతాదు నీటి శాతాన్ని పుట్లూరు చెరువుకు విడుదల చేయాలని అంశం మీద అధికారులతో చర్చించారు.ఆ తర్వాత ముచ్చుకోట 97, 98 కి ఎం హెచ్.ఎల్.సి.కాలువ వద్ద సుబ్బరాయుడు సాగర్ కు నీటి డివైడింగ్ ను పరిశీలించారు.సుబ్బరాయ సాగర్ నిండిన తర్వాత ముచ్చుకోట రిజర్వాయర్ కు నీరు చేరేందుకు డివైడింగ్ ఉపయోగపడుతుంది అధికారులు తెలిపారు. ఇంకా ఎక్కడైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టి నీటి ప్రవాహానికి ఎక్కడ ఇబ్బంది జరగకుండా చూడాలని అధికారులను కోరారు.కాలువ సమీపంలో మరెక్కడ గండి పడకుండా గ్రామస్తులు అధికారులకు సహాయపడాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచించారు.

## అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

**బాపట్ల – నవభూమి :** ప్రజా సమస్యలపై వస్తున్న అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా సంయుక్త కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి 98 దరఖాస్తులు నమోదు అయ్యాయన్నారు. వీక్షణ సమావేశం ద్వారా తహసిల్దార్ లతోనూ పెండింగ్ లో ఉన్న పి జి ఆర్ ఎస్, రెవెన్యూ, రీ సర్వే దరఖాస్తుల గురించి అయన ఆరా తీశారు. పి జి ఆర్ ఎస్ పై వచ్చిన ఫిర్యాదులకు సరైన కారణాలు చూపకుండా అసంపూర్తిగా తిరస్కరించడం సరికాదన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, పెండింగ్ ఉన్న అర్జీలను కేటగిరీల వారీగా విభజించి నివేదించాలని ఆదేశించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించిన తీరుపై అయన ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని పలు సూచనలు చేశారు. గడువు దాటే వరకు అర్జీలు పెండింగ్ లో ఉండరాదన్నారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించడానికి సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, అన్నిశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత ప్రాధాన్యతతో

# ఫిర్యాదులను పరిష్కరిస్తాం

**బాపట్ల – నవభూమి:** పి.జీ.ఆర్.ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా నలుమూలల నుండి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదిదారులు, తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలు క్షుణంగా విని, అర్జీలను పరిశీలించి సంబందిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కరించి భాదితులకు న్యాయం చేయాలని ఎస్పీ ఆదేశించారు. వివిద సమస్యల పరిష్కరం కొరకు పోలీస్ స్టేషన్/కార్యాలయాలకు వచ్చు పిర్యాదుదారులతో పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్పీ ఆదేశించారు.పి.జీ.ఆర్.ఎస్ కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని ఎస్పీ ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో 37 మంది ఫిర్యాదుదారులు




వారి సమస్యలు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పరిష్కార వేదికలో 191 ఫిర్యాదులు



అమలాపురం. డిసెంబర్16.( నవభూమి ప్రతినిధి) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అత్యంత నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్ర మాన్ని జిల్లా అధికారులతో నిర్వ హించారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్. జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి డిఆర్డిఏ పి డి శివశంకర్ ప్రసాద్. డ్వామా పిడి ఎస్ మధుసూదన్. ఐసిడిఎస్ పిడి ఎం ఝా న్సీ రాణి




లు .అర్జీదారుల నుండి సుమారుగా191 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కార మార్గాలు నాణ్య తతో చూపుతూ రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా అప్రమ త్తంగా వ్యవహరించాల న్నారు. అర్జీదారుల ఫిర్యా దుల పట్ల క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి నిబం ధనల మేరకు తగు పరిష్కార మార్గాలు అర్జీదారుడు సంతృప్తి చే%శీ%దే స్థాయిలో పరిష్కార మార్గాలు చూ పాలని ఆదేశించారు. ప్రభుత్వ మూడంచెల విధానంలో సంతృప్తి స్థాయిలను నిరంతరం పర్యవేక్షిస్తుందని కావున ప్రతి అధికారి అర్జీలను క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారించి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని ఆయన. ఆదేశించారు

## శ్రీ దుర్గమ్మ దేవర మహోత్సవానికి

# రూ.11వేలు అందజేత

◆ విరాళం అందజేసిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు

**కౌతాళం, డిసెంబర్16(నవభూమి న్యూస్):** మండలంలోని నదిచాగి గ్రామంలో జరిగే శ్రీ శ్రీ దుర్గమ్మ దేవర మహోత్సవానికి సోమవారం రూ.11 వేలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ శ్రీ చెన్న బసప్ప ధని తెలిపారు. అందరూ భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్దు, డింగి రఘురాం మరియు నదిచాగి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నార్థకంగా శాంతిభద్రతలు




**అనకాపల్లి (నవభూమి న్యూస్):** జిల్లాలో రౌడీషీటర్లు రెచ్చిపోతున్నారు. కొంతమంది రౌడీషీటర్లు స్థానికంగా ఆధిపత్యం కోసం హత్యలకు తెగిస్తుండగా, మరికొంతమంది మద్యం మత్తులో హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడుతున్నారు. గత నెల మూడో వారంలో నర్సీపట్నం మునిసిపాలిటిలోని కొత్తవీధిలో ఒక యువకుడి హత్యే ఇందుకు ఒక ఉదాహరణ. మరోవైపు జిల్లాలో గంజాయి వినియోగం చాపకింద నీరులా విస్తరిస్తున్నది. గంజాయికి అలవాటుపడిన వ్యక్తులు పలురకాల నేరాలకు పాల్పడుతున్నారు. కొంతమంది పోలీసుల అవినీతి, విధి నిర్వహణలో నిర్లక్ష్యంతోపాటు వైఫల్యం, అసాంఘిక శక్తులపై నిఘా కొరవడడమేనన్న ఆరోపణలు వినిపిస్తున్నారు. ఈ తరహా పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాల్సిన స్పెషల్ బ్రాంచి విభాగం ఉనికిని కోల్పోయింది. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు, సిబ్బంది మామూళ్ల మత్తులో జోగుతూ విధులను విస్మరిస్తున్నట్టు విమర్శలు గుప్పుమంటున్నాయి. కొన్ని పోలీసు స్టేషన్లు భూ తగదాలు, వ్యక్తిగత గొడవల సెటిల్‌మెంట్‌లకు కేరాఫ్‌గా మారాయి. రౌడీషీటర్లపై కొరవడిన నిఘా జిల్లాలో రౌడీషీటర్లపై నిఘా కొరవడింది. కొంతమంది రౌడీషీటర్లు సెటిల్‌మెంట్‌లు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. గతంలో ప్రతి రౌడీషీటర్‌కు ఒక కానిస్టేబుల్‌ను లింక్ చేసేవారు. రౌడీషీటర్ ఉదయం నుంచి రాత్రి నిద్రపోయేంత వరకు ఎక్కెడెక్కడ తిరగాడు, ఎవరెవరితో మాట్లాడాడో సదరు కానిస్టేబుల్‌కు సమాచారం ఉండడంతో నేరాలకు పాల్పడేందుకు అవకాశం ఉండేది కాదు. అయితే ఈ ప్రక్రియను పోలీసులు సీరియస్‌గా అమలు చేయకపోవడంతో కొంతమంది రౌడీషీటర్లు రెచ్చిపోతున్నారు. రాత్రిపూట దారి దోపిడీలు జిల్లాలో రౌడీమూకలు, ఆకతాయిల అరాచకాలకు అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. వాహనాల రద్దీ తక్కువగా వుండే రహదారులు, నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాలను ఎంపిక చేసుకుని దారి దోపిడీలకు తెగబడుతున్నారు. ప్రధానంగా ద్విచక్ర వాహనాలపై ఒంటరిగా వచ్చే వారిని లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తున్నారు. డబ్బు, బంగారం వస్తువులను దోచుకుంటున్నారు. పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్ నుంచి సబ్బవరం వెళ్లే మార్గంలో, లంకెలపాలెం-అనకాపల్లి జాతీయ రహదారిలో తాడి మూడు కణాల నుంచి తాడి వెళ్లే రహదారిలో తరచూ దారి దోపిడీలు జరుగుతున్నాయి. కొంతమంది ఆకతాయిలు ముఠాలుగా ఏర్పడి అర్ధరాత్రి లారీలను ఆపుతున్నారు. డ్రైవర్లపై దాడి చేసి వారి నుంచి డబ్బులు లాక్కొంటున్నారు. చీకటి పడిన తరువాత ద్విచక్ర వాహనాలపై ఒంటిరిగా వెళుతున్న యువతలను, మహిళలను ఉద్దేశించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇటువంటి వారి ఆగడాలపై పోలీసులకు సమాచారం అందించినప్పటికీ సకాలంలో స్పందించకపోవడం, మరికొంతమంది పోలీసులు స్పందించినప్పటికీ ఆకతాయిలను అదుపులోకి తీసుకుని వారిని డబ్బులు గుంజుకుని వదిలేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మొక్కుబడిగా రాత్రి గస్తీ చోరీలను నియంత్రించేందుకు పోలీసులు రాత్రి గస్తీలు నిర్వహిస్తుంటారు. కానీ జిల్లాలో అత్యధిక పోలీసు స్టేషన్ల పరిధిలో రాత్రి గస్తీ మొక్కుబడిగా తంతుగా మారింది. గస్తీ సిబ్బంది బీట్ పుస్తకాలు పట్టుకొని తమకు వీలుగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసుకుని అక్కడ నిద్రిస్తున్నారు. మరికొంతమంది పోలీసు సిబ్బంది గస్తీ డ్యూటీలను పక్కనపెట్టి స్థానికంగా ఉన్న లాడ్జీలు, పెట్రోల్ బంకుల్లోని రెస్ట్‌రూముల్లో సేదతీరుతున్నారు. సాధారణంగా దొంగల కదలికలపై పోలీసులు కన్నేయాలి. కానీ ఇక్కడ దొంగలే నిఘా పోలీసుల కదలికలపై కన్నేసి, వారు పర్యటించని ప్రదేశాల్లో నేరాలకు పాల్పడుతున్నారు. నెల వారీ మామూళ్లు! జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది శాంతిభద్రతల కన్నా మామూళ్లు వసూళ్లపైనే శ్రద్ధ చూపుతున్నారు. రహదారుల పక్కనున్న దాబాలు, హోటళ్లు, రెస్టారెంట్లలో అనధికారికంగా మద్యం విక్రయాలు, మద్యపానం వంటివి జరుగుతున్నప్పటికీ పోలీసులు దాడులు చేయడంలేదు. వీటి వద్ద రోడ్డుపై వాహనాలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదు. వీటి నిర్వాహకుల నుంచి నెల వారీ మామూళ్లు వసూలు చేస్తుండడమే ఇందుకు కారణమని తెలిసింది. ఎస్.రాయవరం, కోటవురట్ల, ఎలమంచిలి మండలాల సరిహద్దు గ్రామాల్లో వున్న తోటల్లో పేకాట, కోడిపందేలు నిత్యకృత్యం అయ్యాయి. ముఖ్యంగా పేకాట డెన్‌లు నిర్వహించే వ్యక్తులతో స్థానిక పోలీసులు లాలూచీ పడి, స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. ఈ నెల 13వ తేదీన ఎస్.రాయవరం మండలం ధర్మవరం అగ్రహారం శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై స్థానిక పోలీసులు కాకుండా స్పెషల్ బ్రాంచి పోలీసులు దాడి చేయడం ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తున్నది. పేకాట డెన్‌పై స్పెషల్ బ్రాంచ్ సీఐ బాలసూర్యారావు, ఎలమంచిలి రూరల్ ఎస్ఐ ఉపేంద్ర ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడి చేసి 27 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని, రూ.1,89,000 నగదు, 18 మొబైల్ ఫోన్లు, 12 బైకులను స్వాధీనం చేసుకున్న తరువాతే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసు స్టేషన్‌లలో సివిల్ సెటిల్‌మెంట్‌లు జిల్లాలోని కొన్ని పోలీస్ స్టేషన్లు సివిల్ సెటిల్‌మెంట్‌లకు అడ్డాగా మారిపోయాయి. కొన్ని పోలీసు స్టేషన్‌ల ముఖద్వారం వద్ద 'సివిల్ తగాదాలు ఇచ్చట పరిష్కరించబడవు' అనిఇ బోర్డులు పెట్టి వుంటాయి. కానీ అత్యధిక సెటిల్‌మెంట్‌లు ఇక్కడే జరుగుతుంటాయి. ఆస్తుల వివాదాల్లో వాస్తవంగా పోలీసులు తలదూర్చకూడదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. కానీ ఆస్తుల వివాదాల్లో ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికి కొమ్ముకాస్తూ, అవతల వ్యక్తులను బెదిరించి, ఇబ్బందులకు గురి చేస్తున్నారు

## అట్టడుగు స్థాయి నుంచి సుస్థిర అభివృద్ధి సాధించాలి



**మాడుగుల డిసెంబర్ 16 నవభూమి** రాష్ట్ర పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ అట్టడుగు స్థాయి నుంచి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని శ్రీకారం చుట్టింది. సుస్తిరాభివృద్ధి లక్ష్యాలను 9 విస్తృత ఇతివృత్తా లుగా క్రోడీకరించడం ద్వారా ప్రణాళిక విధానాని కి పంచాయితీ రాజ్ శాఖ శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సోమవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయం లో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక పై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కె.అప్పారావు , ఎంపీపీ వెంకట రాజారాం , శిక్షణ కో ఆర్డినేటర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.


## 20న మండల పరిషత్ సమావేశం:ఎంపీడీవో



**మామిడికుదురు.డిసెంబర్16. నవభూమి:** మామిడికుదురు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీన శుక్రవారం జరుగుతుందని ఎంపీడీవో వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ కుసుమ వనజ కుమార్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు వరప్రసాద్ సత్యనారాయణ లో హాజరవుతారని తెలిపారు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు సర్పంచులు హాజరుకావాలని ఆయన కోరారు. పలు శాఖల సంబంధించిన ఉద్యోగులు ఈ సమావేశంలో పాల్గొంటారని. అన్నారు.

## కేంద్రమంత్రి కుమారస్వామిని కలిసిన ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం డిసెంబర్ 16 నవభూమి** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో కర్ణాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత కేంద్ర యూనియన్ మినిస్టర్ ఆఫ్ హెవీ ఇండస్ట్రీస్ మంత్రి హెచ్ డి కుమారస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇండస్ట్రీస్ ఇతర అంశాల పైన చర్చించి, జిల్లాలో ఇండస్ట్రీస్ అభివృద్ధి చెందడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు .



## ప్రశాంతంగా సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు



**యర్రగొండపాలెం-నవభూమిప్రతినిధి:** పుల్లలచెరువు మండలంలో సాగునీటి వినియోగదారుల సంఘాలు ఎన్నికలు ప్రశాంతగా జరిగాయి. మొదటగా ఆరు మంది ప్రాదేశిక సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం సభ్యులలో నుంచి వీరిలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. పుల్లలచెరువు మండల కేంద్రంలోని చిన్నకండ్లేరు చెరువు ఆయకట్టు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా కొలుకులూరి కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా కొండ చిన్న హనుమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పిఓ చేతులమీదుగా డిక్లరేషన్ ఫారం అందుకున్నారు. ఈ సందర్భంగా సాగునీటి వినియోగదారుల సంఘానికి అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కుమార స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నన్ను గుర్తించి నాకు ఈ భాధ్యత ఇచ్చినందుకు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకి,మండల పార్టీ అధ్యక్షుడు ఈ పయ్యావుల ప్రసాద్‌కి అలాగే పార్టీ నాయకులకు,ప్రాదేశిక సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్లకండ్లేరు ఆయకట్టు కింద ఉన్న రైతులకు ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి పోరాడుతానని అలాగే చిన్నకండ్లేరు చెరువు అభివృద్ధికి పాటుపడతానని సందర్భంగా తెలియజేశాడుఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాదు. గజ్వల్లి భాస్కరరావు. మాజీ సర్పంచి వేముల కిష్టయ్య. ఎంపీటీసీ రాధాకృష్ణ. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ. మండల నాయకుడు అనిల్. బడిపాటి ఆంజనేయులు. మాజీ వైస్ సర్పంచి చిరదల రవి రైతులు అధ్యక్షులను ఉప అధ్యక్షులను ఘనంగా సన్మానించారు